
నందిగాం: కాపుతెంబూరు శిబిరాన్ని సందర్శించిన డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రసాదరావు


సంతబొమ్మాళి: పాలతలగాంలో మందులను పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు సంపతిరావు రాఘవరావు


కోటబొమ్మాళి: చీపుర్లపాడులో మందులు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్


పలాస: మాకన్నపల్లిలో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

పల్లెచెంతకు వైద్యం

పల్లెచెంతకు వైద్యం చేరువ కావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న చొరవను అభినందిస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారోగ్యం కోసం తీసుకుంటున్న చర్యలతో ఆనందంతో ఉప్పొంగుతున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో సోమవారం నిర్వహించగా.. ప్రజలు భారీగా తరలివచ్చి వైద్య పరీక్షలు జరిపించుకున్నారు. డాక్టర్లు శిబిరాలకు వచ్చిన వారికి పరీక్షలు చేసి మందులను అందజేశారు.


టెక్కలి ఆదిఆంధ్రావీధిలో రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న కేంద్రమాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి


మందస: కొండలోగాంలో మాట్లాడుతున్న అధికారులు, హాజరైన గిరిజనులు


వజ్రపుకొత్తూరు రూరల్: వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న ప్రజా ప్రతినిధులు నాయకులు


ఇచ్ఛాపురం రూరల్: డొంకూరు వైద్య శిబిరానికి హాజరైన జనం


సోంపేట: రాజం వైద్య శిబిరానికి హాజరైన గ్రామస్తులు

క్లుప్తంగా

పాఠశాలకు ఫ్యాన్లు, లైట్లు వితరణ


ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు అందజేస్తున్న సర్పంచ్ బ్రహ్మానందం

కంచిలి: జలంత్రకోట పంచాయతీ పరిధి చొట్రాయిపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం స్థానిక సర్పంచ్ డొక్కరి బ్రహ్మానందం మూడు సీలింగ్ ఫ్యాన్లు, మూడు ట్యూబ్ లైట్లను వితరణ చేశారు. వీటిని ప్రధానోపాధ్యాయుడు మద్దు తిరుపతిరావుకు సోమవారం అందజేశారు. పీఎంసీ చైర్మన్ కర్రి సుందరరావు, సహోపాధ్యాయులు చల్ల లింగమూర్తి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మందస ఎస్సైగా హరికృష్ణ


బాధ్యతలు స్వీకరించిన హరికృష్ణ

మందస: మందస ఎస్సైగా నియమితులైన సీహెచ్ హరికృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు శ్రీకాకుళం సీసీఎస్‌లో పని చేసిన ఆయన బదిలీపై ఇక్కడకు రాగా.. ఇప్పటి వరకూ ఇక్కడ పని చేసిన వై.రవికుమార్ శ్రీకాకుళం సీసీఎస్‌కు బదిలీపై వెళ్లారు. నూతన ఎస్సై హరికృష్ణకు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

క్యాన్సర్ వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సాయం


సాయాన్ని అందజేస్తున్న సేవా సమితి ప్రతినిధులు

వజ్రపుకొత్తూరు: కంబాలరాయుడుపేటకు చెందిన పత్రి వెంకటరమణ లివర్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న పూండికి చెందిన యువతరం సేవా సమితి సభ్యులు రూ.15 వేలు సేకరించారు. ఈ మొత్తాన్ని బాధితుడుకి సోమవారం అందజేసి అండగా నిలిచారు. సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు చింత మురళి, సంస్థ ప్రతినిధులు జి.అశోక్, కె.నిహాల్, జి.అఖిల్, డి.ధనుంజయ్‌స్. ప్రతాప్, వెంకటేష్, రమేష్ ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన


కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఈశ్వరరావు

ఇచ్ఛాపురం రూరల్: బూర్జపాడులోని ఒకటో నంబర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో ఎం.ఈశ్వరరావు సోమవారం సందర్శించారు. చిన్నారులకు అందించేందుకు ఆహారం వండుతున్న ప్రదేశంలో పావురాల రెట్టలు, అపరిశుభ్రంగా ఉన్నాయంటూ స్థానికులు అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసిన నేపథ్యంలో కేంద్రాన్ని పరిశీలించారు. మరోమారు ఇటువంటి సంఘటనలు పునరావృతమైతే చర్యలు తీసుకుంటామని కార్యకర్త కృష్ణవేణిని హెచ్చరించారు. రికార్డులు, హాజరు పట్టికను పరిశీలించారు.

ప్రిన్సిపాల్‌కు అభినందనలు


పాపారావును అభినందిస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు రూరల్: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికై ఇటీవల అవార్డు అందుకున్న అక్కుపల్లి బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.పాపారావును నరేష్ గ్రూప్ ఆఫ్ కంపెనీ వ్యవస్థాపకుడు జి.నరేష్ తదితరులు సోమవారం అభినందించారు. దుశ్శాలువతో సత్కరించి మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.

నేడు మెగా నేత్ర వైద్య శిబిరం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పలాస సత్యసాయి మందిరం వద్ద మంగళవారం ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు శంకర్ ఫౌండేషన్ ప్రత్యేక నిపుణులు నేత్ర పరీక్షలు చేస్తారన్నారు. స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మైనారిటీ నాయకులకు మంత్రి అభినందన


గౌరీత్యాడిని సత్కరిస్తున్న మంత్రి అప్పలరాజు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యురాలు సుజాత త్యాడి, మైనారిటీ నాయకుడు సురేంద్ర నారాయణ గౌరీత్యాడిలను మంత్రి సీదిరి అప్పలరాజు అభినందించారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో మైనారిటీ నాయకులుగా, వైఎస్సార్‌సీపీ నాయకుడుగా రాణిస్తుండడంతో పాటు నూతనంగా జైజగన్నాథ ఒడియా బ్రాహ్మణ సంఘం కార్యదర్శిగా ఎంపిక కావడంతో సంతోషం వ్యక్తం చేశారు.

ఇటీవల ఆ సంఘంలో జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవ ఎన్నుకోవడంతో ఈ సందర్భంగా మంత్రి శాలువతో సత్కరించారు. మైనారిటీలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు ఉన్నారు.

జనరల్ బోగీలు పెంచాలని వినతి


కాశీబుగ్గ: వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీలు పెంచాలని కోరుతూ ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ సభ్యులు పలాస రైల్వేస్టేషన్ మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. సంఘాల ప్రతినిధులు గోరు వాసుదేవరావు, చెల్లూరి రవికుమార్, పవన్‌కుమార్, కృష్ణారావు, వెంకటేష్ ఉన్నారు.

కంచిలి: రైళ్లలో జనరల్ బోగీలను పెంచాలని అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) ప్రతినిధులు కోరారు. యూనియన్ ఆదేశాల మేరకు సోంపేట రైల్వేస్టేషన్లో స్టేషన్ సిబ్బందికి


కంచిలి:వినతిపత్రం అందజేస్తున్న ఏఐవైఎఫ్‌సభ్యులు

స్థానిక యూనియన్ ప్రతినిధులు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. జనరల్ భోగీలను పెంచడంతోపాటు కరోనా సమయంలో ఆగిపోయిన ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని, వందేభారత్ వంటి రైళ్లలో టికెట్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. యూనియన్ ప్రతినిధులు అయినింటి లోకనాథం, పేరాడ లక్ష్మీనారాయణ, సవర జయరాం, జన్ని సోమేశ్ పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు గడువు పెంచాలి

వజ్రపుకొత్తూరు రూరల్: రైతుల ప్రయోజనం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ-క్రాప్ నమోదు ప్రక్రియ గడువును ఈ నెలాఖరు వరకు పొడిగించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కోనారి మోహన్‌రావు కోరారు. సీతాపురంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 4.50 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ పంటను రైతులు సాగు చేస్తుండగా ఇప్పటి వరకు 81 శాతం ఈ క్రాప్ నమోదు అయిందన్నారు. ఈ ప్రక్రియ నేటితో ముగియనుండటంతో మిగిలిన రైతులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. శతశాతం పూర్తి చేసి ప్రతి రైతుకు ప్రయోజనం చేకూర్చాలని కోరారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఉభాలు ఆలస్యమయ్యాయని, కౌలు రైతులకు సీసీఆర్ సర్టిఫికెట్లు జారీ చేయడానికి యజమా


మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోహన్‌రావు

నులు సకాలంలో సహకరించకపోవడంతో పాటు సాంకేతిక సమస్యలు తలెత్తడంతో ఈ క్రాప్ నమోదు ఆలస్యమైందన్నారు. ఆయనతో పాటు రైతు సంఘం మండల అధ్యక్షుడు కె.బాలాజీ, కార్యదర్శి టి.భాస్కరరావు ఉన్నారు.

జీడి రైతులను ఆదుకోవాలి

మందస: జీడి రైతులను ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్.గణపతి కోరారు. భైరిసారంగపురం పంచాయతీ రాధాకృష్ణపురం వద్ద జీడి, రైసుమిల్లుల వర్కర్లతో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. జీడిరంగం ప్రస్తుతం పలు సమస్యలను ఎదుర్కొంటుందన్నారు. దీనిపై ఈ నెల పదో తేదీన కాశీబుగ్గలో ప్రత్యేక సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న ఈ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ


కార్మికులతో మాట్లాడుతూ గణపతి

మండల కన్వీనర్ కె.కేశవరావు, రైస్‌మిల్లు వర్కర్ల యూనియన్ నాయకులు బాలకృష్ణ, దుర్యోధన, తులసీరాజు, ధర్మారావు, పోలయ్య పాల్గొన్నారు.

మట్టి ఖర్చులు అందజేత

కవిటి: కవిటి పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికునిగా పనిచేస్తున్న లిమ్మాయి రామ్మూర్తి ఆదివారం రాత్రి మృతి చెందాడు. ఆయన అంత్యక్రియల నిర్వహణకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రూ.15 వేలు చెల్లించినట్టు పంచాయతీ ఈవో జి.వీరభద్ర స్వామి తెలిపారు. స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు మృతుని కుటుంబసభ్యులకు మట్టి ఖర్చుల్ని సోమవారం అందించారు.


సాయాన్ని అందజేస్తున్న దృశ్యం

నేడు పలు గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

టెక్కలి: అయోధ్యపురం గ్రామంలో మంగళవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సీహెచ్ లక్ష్మీబాయి తెలిపారు.
సోంపేట: సోంపేట మేజర్ పంచాయతీ సచివాలయం-3 పరిధిలోని ఆదర్శ పాఠశాల ఆవరణలో వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు కొర్లాం పీహెచ్‌సీ వైద్యాధికారిని టి.శ్రీవందిత చెప్పారు.
ఇచ్ఛాపురం రూరల్: బిర్లంగి గ్రామ సచివాలయం పరిధిలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు కొళిగాం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రేవతి భేరి తెలిపారు.
వజ్రపుకొత్తూరు: కంబాలరాయుడుపేట సచివాలయం ఆవరణలో శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ వంక చిరంజీవి తెలిపారు.

వాషింగ్‌మిషన్ వితరణ


వాషింగ్ మిషన్ వద్ద బాలసదనం చిన్నారులు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలసదనానికి ప్రవాస భారతీయుడు రూ. 28 వేలు విలువ చేసే వాషింగ్ మిషన్‌ను వితరణ చేశాడు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన బమ్మిడి కిశోర్‌కుమార్ లండన్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా స్థిరపడ్డారు. బమ్మిడి జోగమ్మ జ్ఞాపకార్థం దీన్ని వితరణ చేశారు. కిశోర్‌కుమార్ మిత్రబృందం హనుమంతు జనార్దన, బొత్స మధు, రుంకు తారకేశ్వరరావు, కొల్లి ఫాల్గుణరావు, ఆసపాన బాలరాజులు ఉన్నారు.

సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన


భూమి పూజ చేస్తున్న గిరిబాబు, కృష్ణారావు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీని మంత్రి సీదిరి అప్పలరాజు సహకారంతో అభివృద్ధి చేస్తున్నట్టు మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు అన్నారు. 13వ వార్డు న్యూకాలనీలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు (బుజ్జి) ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం భూమిపూజ చేశారు. ఇటీవల మంత్రి పర్యటనలో మంజూరు చేసిన గడప గడపకు మన ప్రభుత్వ నిధులు రూ.7.50 లక్షలతో సీసీ రోడ్డును నిర్మిస్తున్నట్టు చెప్పారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, కమిషనర్ టి.నాగేంద్రకుమార్, కౌన్సిలర్లు సవర సోమేశ్వరరావు, పోతనపల్లి హరిప్రసాద్, డీఈ బళ్ల హరికృష్ణ, ఏఈ బీర అవినాష్ పాల్గొన్నారు.

నేడు వినియోగదారుల వేదిక

ఇచ్ఛాపురం: విద్యుత్ సమస్యల పరిష్కారంలో భాగంగా సోంపేట విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయం వద్ద మంగళవారం వినియోగదారుల వేదిక నిర్వహిస్తున్నట్టు ఇచ్ఛాపురం ఏఈ కె.గోవిందరావు తెలిపారు. ఈమేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఫోరం చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి సత్యన్నారాయణ అధ్యక్షతన నిర్వహించే వేదికకు వినియోగదారులు హాజరై తమ సమస్యలను ప్రస్తావించవచ్చునన్నారు. పలాస ఈఈ జి.ప్రసాద్ కూడా పాల్గొంటారన్నారు.

నేడు న్యాయ విజ్ఞాన సదస్సు

టెక్కలి: టెక్కలి భవిత కేంద్రం వద్ద మంగళవారం ఉదయం పది గంటల నుంచి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నట్లు కోర్టు వర్గాలు సోమవారం ఓ ప్రకటనలో తెలిపాయి. జూనియర్ సివిల్ జడ్జి ఎస్.హెచ్.ఆర్.తేజ చక్రవర్తి మల్ల ఆధ్వర్యంలో మానసిక దివ్యాంగుల హక్కులపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

ఫ్లోరైడ్ సమస్య పరిష్కరించాలి

- సబ్ కలెక్టర్‌కు లచ్చన్నపేట గ్రామస్తుల వినతి

టెక్కలి: తమ గ్రామంలో మంచినీటి వనరులు పూర్తిగా కలుషితంగా మారాయని, అధికంగా ఫ్లోరైడ్ ఉండడంతో కిడ్నీ వ్యాధులకు గురవుతున్నామని టెక్కలి మేజర్ పంచాయతీ లచ్చన్నపేట గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరుతూ టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్‌కు సోమవారం నిర్వహించిన స్పందనలో విన్నవించారు. పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికీ స్పందించడం లేదని వాపోయారు. దీంతో సబ్ కలెక్టర్ స్పందిస్తూ ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ మోహన్‌ను పిలిపించి వారం రోజుల్లోగా లచ్చన్నపేట గ్రామంలో మంచినీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారం రోజుల్లోగా సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టకపోతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. టెక్కలి మండలం శ్యామసుందరాపురం


మంచినీటి సదుపాయం కల్పించాలని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ మోహన్‌ను ఆదేశిస్తున్న సబ్ కలెక్టర్ నూరుల్ కమార్

గ్రామం సమీపంలో సర్వే నంబరు 250-11ఏ లో చెరువు ఆక్రమణలు తొలగించాలని విఘ్నేశ్వరరావు ఫిర్యాదు చేశారు. తనకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేయాలని కోటబొమ్మాళి మండలం తిలారు గ్రామానికి చెందిన బి.శివసత్యం విన్నవించారు. స్పందన విభాగానికి మొత్తం 15 వినతులు అందాయి.

రైతు సమస్యలపై వినతి

మందస: రైతాంగ సమస్యలు పరిష్కరించాలని రైతాంగ సమస్యల సాధన కమిటీ, మహేంద్ర, చైతన్య రైతు సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు పలాస రెవెన్యూ డివిజనల్ అధికారి తమరాల సీతారామమూర్తికి సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. మందస, పలాస, వజ్రపుకొత్తూరు మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలన్నారు. వ్యవసాయ ఆధారిత గ్రామాల్లో ఏటా జూన్ మొదటి వారంలో ఉబాలు జరుగుతాయని, ఈ ఏడాది ఆగస్టు 15 అనంతరం అరకొరగా కురిసిన వర్షాలకు అక్టోబరు నెలాఖరు వరకు దమ్ములు అవుతునే ఉన్నాయన్నారు. రైతులు వ్యయ, ప్రయాసకోర్చి ఉబాలు చేయగా, వానలు సకాలంలో పడకపోవడంతో అవి ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణ వర్షపాతం కంటే తక్కువ నమోదైందని, రైతుల సమస్యలను పరిశీలించి


ఆర్డీవో సీతారామమూర్తికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

పలాస నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో రైతాంగ సమస్యల సాధన కమిటీ నాయకులు మామిడి మాధవరావు, బెస్త కామేశ్వరరావు, రామారావు, చలపతిరావు, కొర్ల హేమారావుచౌదరి, ముకుందరావు, దుర్యోధన ఉన్నారు.

కళాకారుడు కుటుంబానికి పరామర్శ

పలాస: మాకన్నపల్లి గ్రామానికి చెందిన జానపద గాయకుడు సాలిన అశోక్‌కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గొర్రెలు, మేకల పెంపకందారుల జిల్లా సంఘం చైర్మన్ రాపాక చిన్నారావు, పలాస గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాలరావు తన మిత్ర బృందంతో వెళ్లి అతని కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. నిత్యావసర సరుకులు, కొంత నగదును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్.రమేష్‌నాయుడు, సర్పంచ్ సైని దేశయ్య, పంచాయతీ విస్తరణాధికారి మెట్ట వైకుంఠరావు, ధనరాజు,


పరామర్శలో గ్రీన్ ఆర్మీ సభ్యులు, అధికారులు

పలాస-కాశీబుగ్గ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రోణంకి శాంతికుమారి ఉన్నారు.

సంక్షిప్తంగా..

వైఎస్సార్ సంపూర్ణ పోషణ అందజేత


కిట్లను పంపిణీ చేస్తున్న చంద్రకళారెడ్డి

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 25వవార్డు అంగన్‌వాడీ కేంద్రం వద్ద సోమవారం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పట్టణ వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు, 25వవార్డు కౌన్సిలర్ బోర చంద్రకళా రెడ్డి కిట్లను అందజేశారు.

వేతనాలు అందజేయాలని విజ్ఞప్తి


ధర్నా చేస్తున్న కార్మికులు

టెక్కలి: బకాయి వేతనాలు అందజేయాలని కోరుతూ టెక్కలి మేజర్ పంచాయతీ కార్మికులు సోమవారం ధర్నా చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వంటా-వార్పు కార్యక్రమం నిర్వహించారు.

నేడు జీడి రైతుల సమస్యలపై సదస్సు

వజ్రపుకొత్తూరు రూరల్/కాశీబుగ్గ: ఉద్దానం జీడి రైతుల సమస్యలపై మంగళవారం ఉదయం పది గంటలకు కాశీబుగ్గలోని టి.కె.ఆర్.కల్యాణ మండపంలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్టు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహన్‌రావు తెలిపారు. ముఖ్యఅతిథిగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పాల్గొంటారన్నారు. రైతులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

తూటికాడ కషాయం తయారీపై అవగాహన


కషాయం తయారీని నేర్పిస్తున్న వ్యవసాయం సిబ్బంది

కంచిలి: అంపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా సామూహిక తూటికాడ కషాయం తయారీ విధానాన్ని మండల యాంకర్ టి.శివానందం ఆధ్వర్యంలో సిబ్బంది రైతులకు సోమవారం వివరించారు. దీన్ని పంటలపై వాడే విధానం, ప్రయోజనాలను తెలియజేశారు. వరిలో దోమపోటుకు ఎటువంటి ఖర్చు లేకుండా రామబాణం వలే పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంటీ సూర్యనారాయణ, ఐసీఆర్‌పీలు బి.పుష్ప, రేవతి, విజయలక్ష్మి, భవానీ, మీన ఉన్నారు.